



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :117 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం1జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 117 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 1 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur











# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక :117 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం1జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 117 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 1 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# నాకు హైకమాండ్ ఎవరూ లేరు

**పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ**

**ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం చంద్రబాబు**

**గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు హాజరు**







**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (డిసెంబరు 31) పల్నాడు జిల్లా యల్లమందలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి స్వయంగా పింఛన్ లబ్ధిదారులకు నగదు అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తలుచుకుంటే ఏదైనా సాధ్యం చేస్తారని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ అని పేర్కొన్నారు. తన జీవితంలో ఎన్నడూ చూడనంత విధ్వంసం గత ఐదేళ్లలో చూశానని వెల్లడించారు. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి నిర్వీర్యం చేశారని, కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో కంపెనీలన్నీ రాష్ట్రం నుంచి పారిపోయాయని, తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ ఒక్కో కంపెనీ రాష్ట్రంలోకి అడుగుపెడుతున్నాయని వివరించారు. విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని వేధింపులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే తాటతీస్తానని చంద్రబాబు హెచ్చరించారు. మంచివాళ్లకు మంచిగా ఉంటా... దారి తప్పితే ఊరుకునేది లేదని అన్నారు.
ఇక, నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని, జలహారతి పథకానికి శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారుచేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి శ్రీకారం చుట్టబోతున్నామని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎటువంటి కష్టాలు రాకుండా అండగా నిలుస్తామని వివరించారు.
తాము అధికారంలోకి రాగానే చెత్తపై పన్ను ఎత్తివేశామని తెలిపారు. గుంతలు లేని రహదారులు ఉన్న రాష్ట్రంగా మార్చే బాధ్యత తమది అని పేర్కొన్నారు. "మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెం.217ని రద్దు చేశాం. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఇప్పటిదాకా 198 అన్న క్యాంటీన్లు నెలకొల్పాం... అవసరమైతే ఇంకా ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట

- గోడౌన్ లో బియ్యం మాయమైన వ్యవహారంలో పేర్ని నానిపై కేసు నమోదు
- పేర్ని నానిపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ సోమవారానికి వాయిదా




**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన కేసులో పేర్ని నానిపై మచిలీపట్నం తాలూకా పీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఆయనను

వివరాలు 11లో..

## పింఛను లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి కాఫీ తయారు చేసిన చంద్రబాబు..

- రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వం
- యలమంద గ్రామంలో స్వయంగా పింఛన్లను అందించిన చంద్రబాబు
- ఏడుకొండలు అనే లబ్ధిదారుడి ఇంట్లో కాఫీ తయారు చేసిన సీఎం

వివరాలు 11లో..



## కోటప్పకొండను సందర్శించిన సీఎం చంద్రబాబు

- ఏపీలో పెన్షన్ల పంపిణీ
- పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్లు పంపిణీ చేసిన చంద్రబాబు
- అనంతరం కోటప్పకొండ చేరుకున్న వైనం
- త్రికూటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పెన్షన్ల పింపిణీ అనంతరం... ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండను సందర్శించారు. ఇక్కడి త్రికూటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రికి ఆలయం వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో చంద్రబాబు

వివరాలు 11లో..

## రెండు ఎకరాల చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారు?

- సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని అమర్ నాథ్ విమర్శ
- తమ పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని వ్యాఖ్య
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులకు ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం ఏమయిందని అమర్ నాథ్ ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు

వివరాలు 11లో..

## 2025కి ఘనంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా



- ఆక్లాండ్ లోని స్కై టవర్ వద్ద ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- మనకంటే అరగంట ముందు కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టనున్న నేపాల్, బంగ్లాదేశ్
- రష్యాలో రెండు సార్లు కొత్త సంవత్సర వేడుకలు
- కళ్లు మిరుమిట్లు గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా

**పెన్ పవర్ డెస్క్:**కొత్త సంవత్సర వేడుకలకు యావత్ ప్రపంచం సిద్ధమయింది. మన దేశంలో కూడా పూర్తిగా సందడి వాతావరణం నెలకొంది. 2025 సంవత్సరానికి న్యూజిలాండ్ ఘనంగా స్వాగతం పలికింది. న్యూజిలాండ్ రాజధాని ఆక్లాండ్ లోని స్కై టవర్ వద్ద న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ గ్రాండ్ గా జరిగాయి. మన కాలమానం ప్రకారం సాయంత్రం 3.45 గంటలకు న్యూజిలాండ్ కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి అడుగు పెట్టింది. ఆస్ట్రేలియాలో మన కంటే

వివరాలు 11లో..

## టీటీడీలో జరిగిన అక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళతాం

- మీడియా సమావేశం ఏర్పాటు చేసిన టీటీడీ పాలకమండలి సభ్యుడు
- గత ప్రభుత్వ హయాంలో టీటీడీని దోచుకున్నారని వెల్లడి
- అక్రమార్కులతో రాజీ చేసుకున్నారని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ బీజేపీ నేత, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి నేడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో టీటీడీ దేవస్థానా లను వైసీపీ ఎస్టేట్లుగా మార్చారని మండిపడ్డారు. టీటీడీలో అక్రమాలు చేసిన వారిని



వివరాలు 11లో..

## రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన మణిపూర్ ముఖ్యమంత్రి

- జాతుల వైరంతో అట్టుడికిన మణిపూర్
- రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలకు క్షమాపణ చెప్పిన బీరేన్ సింగ్
- కొత్త సంవత్సరంలో కొత్త జీవితాలను ప్రారంభిద్దామని పిలుపు

**పెన్ పవర్ డెస్క్:**జాతుల మధ్య వైరంతో మణిపూర్ అట్టుడి కిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది రాష్ట్రం లో అల్లకల్లోల పరిస్థితులు కొనసాగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి



వివరాలు 11లో..

## న్యూఇయర్ పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్త

- సైబర్ నేరగాళ్లు న్యూఇయర్ పేరుతో లింక్స్ పంపిస్తారన్న పోలీసులు
- అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయవద్దని సూచన
- ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచన




**పెన్ పవర్ డెస్క్:**న్యూఇయర్ పేరుతో వచ్చే లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. 2025 కొత్త ఏడాది నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు న్యూఇయర్ పేరుతో లింక్స్‌ను పంపించి ఓపెన్ చేయమని చెప్పే ఆస్కారం ఉంటుందని, అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయవద్దని సూచించారు. అవగాహన లేకుండా లింక్స్‌ను క్లిక్ చేస్తే మోసపోతారని హెచ్చరించారు.తెలియని లేదా కొత్త నెంబర్ల నుంచి వచ్చే మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని హెచ్చరించారు. కొత్త ఏడాదిని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పోలీసులు సూచన చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగేలా, ఇతరుల మనోభావాలు రెచ్చగొట్టేలా కార్యక్రమాలు చేయవద్దన్నారు. పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు

- పలువురు ఐఏఎస్ లకు ముఖ్య కార్యదర్శి హోదా
- మరికొందరికి కార్యదర్శి హోదా
- ఐపీఎస్ అధికారులు సిద్ధార్థ్ కౌశల్, విక్రాంత్ పాటిల్ లకు కూడా పదోన్నతి



నూతన సంవత్సర ఆగమనా నికి ముందు ఏపీలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వ శుభవార్త చెప్పింది. వారికి ప్రమోషన్లు ఇస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారులు సాల్మన్ ఆరోక్యరాజ్, సురేశ్ కుమార్ లకు పదోన్నతి కింద ముఖ్య

వివరాలు 11లో..

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**పెన్ పవర్, డిసెంబర్ 31, అద్దంకి**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో ప్రజలందరి కలలు సాకారం కావాలని ప్రజలంతా ఆనందంగా,సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో వర్ధిల్లాలన్నారు . కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తూనే నవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని అయన ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన ఎజెండాలుగా ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. 2025 నూతన సంవత్సరం వేడుకలు ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.



# కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త అవకాశాలు, ఆనందాలతో జీవితాలు నిండాలి

## జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చరణ్‌తేజ**



**చిలకలరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 31**

నియోజకవర్గ ప్రజలకు, జనసేనికులకు, వీర మహిళలకు ఆరోగ్యం, ఆనందం, సంపద, జ్ఞానం, శాంతి, శ్రేయస్సు ఈ నూతన సంవత్సరంలో కలగాలని జనసేన పార్టీ నాయకులు మండల నేని చరణ్‌తేజ అన్నారు . నూతన సంవత్సరం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త అవకాశాలు, సరికొత్త ఆనందాలతో జీవితాలు నిండిపోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలోనే కొత్త ఆశలతో సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం రానున్న నూతన సంవత్సరంలో నూతన ఒరవడితో నిర్మాణాత్మక సంక్షేమాభివృద్ధి పథకాలు అమలు చేయనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కొత్త సంవత్సరం ప్రజలకు మరిన్ని ఆనందాలు, సంతోషాలు ఇవ్వాలని ఆకాంక్షించారు.

# పండుగలాగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం..

## మున్సిపల్ చైర్మన్ రబ్బాని..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 31:**

పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతీ నెలా ఒక పండుగ లాగా నిర్వహిస్తున్న సంక్షేమ ప్రభుత్వం, మన చంద్రన్న ప్రభుత్వం అని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ పేర్కొన్నారు,గతంలో పెన్షన్ల పంపిణీ అంటే లబ్దిదారులు రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, కానీ 1 వ తారీఖు రాకమునుపే రెండు రోజుల్లోనే మొత్తం పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వానికి పెన్షనర్లు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జనవరి నెలకు సంబంధించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వారు పార్టీ నేతలతో కలిసి పట్టణంలోని నెహ్రూ నగర్ యందు పలువురు లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని అందించడం జరిగింది. 1 వ తారీఖు రాక ముందే పెన్షన్లు అందించటం పట్ల పలువురు పెన్షన్ అందుకునే లబ్దిదారులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్. సుభానీ, అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, తోట బ్రహ్మస్వాములు, అబ్దుల్ మజీద్, పిల్లి కోటి,జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, షేక్ బడే మియా, దాసు, కేశానుపల్లి రమేష్, శ్యామ్, సలావుద్దీన్, వార్డు అడ్మిన్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

## వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ అధ్యక్షులు నకరికంటి

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 31**

గత వారం రోజులుగా రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీడర్ సెల్ అధ్యక్షులు నకరికంటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఒంగోలు నగరంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కడప, అనంతపురం, గుంటూరు జిల్లాలలో న్యాయవాదులపై పోలీసులు భౌతిక దాడులకు దిగుతున్నారని ప్రజా పోలీసింగ్ వ్యవస్థకు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. అనంతపురం 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో శేషాద్రి అనే సీనియర్ న్యాయవాది విచారణ పేరుతో వేధించి ఆయన మృతికి కారణమయ్యారని ఆ పోలీస్ స్టేషన్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పొన్నూరు బారో అసోసియేషన్ సభ్యులు బేతాళ ప్రకాష్ ను అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని అలాగే సుదర్శన్ రెడ్డి పైన కూడా దాడి చేశారని ఈ దాడులను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బారోసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించడం జరిగిందని అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో కూడా విధులు బహిష్కరించాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అని చెప్పుకుంటున్న పోలీసులు దురుసుగ వ్యవహరించడం సరైనది కాదని రాష్ట్ర ప్రభుత్వం ఈ దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో న్యాయవాదులపై పోలీసులు చేసిన దాడులను అరికట్టేందుకు వెంటనే వారిపై కేసులు నమోదు చేయాలని, న్యాయవాదులకు రక్షణ చట్టం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కటారి శంకర్, న్యాయవాదుల విభాగం సభ్యులు కాటుకూరి బాబురావు, షేక్ హిదాయతుల్లా, గంగవరపు ప్రవీణ్ కుమార్, పివి రాఘవరావు, కే స్వామి రెడ్డి, జి సావిత్రి,ఎన్ పద్మలత, ఎన్ సుధారాణి, టి సుధారాణి, రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు జీవనాధారమైన భూమికి భద్రత కల్పిస్తాం

## - బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా









**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 31:**

ప్రజలకి తమకు చెందిన భూమిపై ఎంతో సెంటిమెంటు ఉంటుందని , వారికి జీవనాధారమైన భూమికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందులో భాగంగా " మీ భూమి - మీ హక్కు" పేరుతో జరిగే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ షేక్ సలీమా అన్నారు. ఆదివారం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ లోని నందిరాజు తోట గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ సలీమా పాల్గొని ప్రసంగించారు. భూమి కొలతల్లో తేడాలు,సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడాలు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్ భూముల పరాధీనం తదితర సమస్యలు గురించి వినతులు స్వీకరించి నిర్ణీత సమయంలో పరిష్కారం చేస్తామని తహశీల్దార్ సలీమా చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించారు. మండల సర్వేయర్ లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, గ్రామ రెవెన్యూ అధికారి షేక్ కాలేషా , గ్రామ పెద్దలు కందుల బాబు, చలమయ్య, అద్దంకి శ్రీనివాసరావు, నక్కా జయశీలరావు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల మధ్య ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం:అర్బన్ సీఐ రమేష్




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 31**

పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల మధ్య శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా జరుపుకోవాలని అర్బన్ సీఐ రమేష్ కోరారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ పట్టణ పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. ఇల్లు, ప్రైవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలన్నారు.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని సీఐ ప్రజలకు సూచించారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సరంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడదాం..

## జనసైనికులకు, విరమహిళలకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 31**

కొంగొత్త ఆశలు.. ఆశయాలు.. లక్ష్యాలతో కొత్త ఏడాదిలో అడుగుపెడుతున్న వేళ మరో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడదామని.. 2024 విజయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేద్దామని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన నాయకులకు, జనసైనికులకు, విరమహిళలకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం.అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని,సరికొత్త విజయాలను అందించాలని, ప్రతి ఒక్కరూ సంతోషంతో గడపాలని, ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని పంచాలని బాలాజి ఆకాంక్షించారు. కార్యకర్త పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలోచనలు, ఆశయాలను ప్రజల్లో తీసుకువెళ్లటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంసిద్ధం కావాలని కోరారు.

**ప్రజలకు కొత్త ఏడాది ప్రగతి కానుక**

2024 ఏడాది మాత్రం అందరికీ ప్రత్యేకమని, ఐదేళ్ల జగన్ అరాచక పాలన నుంచి జనానికి విముక్తి కల్పించిందని, ఐకమత్యంతో ఓటర్ల ముందుకొచ్చిన కూటమికి అఖండ విజయాన్ని అందించిందని పేర్కొన్నారు. ప్రజలిచ్చిన ఘనమైన తీర్పుకు అనుగుణంగానే పాలనలో కూటమి సర్కారు మార్పును చూపుతోందని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధితులకు బాసటగా నిలుస్తోంది. 2024 సంవత్సరం అందించిన తీపి ఫలాలను నూతన సంవత్సరంలో అన్ని వర్గాలకు అందించేలా పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తోందని వెల్లడించారు. చరిత్ర ఎరుగని ఓట్ల ఆధిక్యాలతో పట్టాభిషేకం చేసి తమను నెత్తిన పెట్టుకున్న ప్రజలకు కొత్త ఏడాది ప్రగతి కానుక ఇస్తామంటూ కూటమి ప్రభుత్వం హామి ఇచ్చిందన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు - ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 31:**



2024లా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలతో, సరికొత్త ఆలోచనలతో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నిజం చేసే దిశగా అడుగులేస్తోంది. కేవలం 200 రోజుల్లోనే సంచలనాత్మక నిర్ణయాలతో అద్భుతాలు చేసింది. అమరావతి, పోలవరం రెండు కళ్లుగా అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుండటం అభినందనీయం. 2024కు వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరం 2025లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు, నా అభిమానులకు, హృదయ పూర్వక నూతన ఆంగ్ల సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల నాయకత్వంలో, మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్నిరంగాల్లో కొత్త పుంతలు తొక్కాలని, ప్రపంచం గర్వించేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. కొత్త ఏడాదిలో రైతులు, మహిళలు, వ్యాపారులు సహా అన్నివర్గాల వారికి మంచి జరగాలని, తలపెట్టే పనులు విజయం చేకూరి, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అభిలషిస్తున్నాను.

# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పబ్బుటి సుబ్బారావు ఏకగ్రీవ ఎన్నిక

**పెద్ద దోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 31**

పెద్దదోర్నాల మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ సమావేశాన్ని స్థానిక అమ్మవారిశాలుదేవస్థానంలో నిర్వహించారు.ఈ సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షుడిగా పబ్బతి సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నుకోగావైస్ ప్రెసిడెంట్ గా సంకా ప్రసన్న సెక్రటరీగా వెచ్చ రఘు,జనరల్ సెక్రటరీగా గుంట్ల చలపతిరావు ట్రెజరీగా పెరుమాళ్ళ రామారావును ఎన్నికన్నారు.ఈఎన్నికను జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజర్ సెక్రెటరీ మువ్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



# రెవిన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొనుచున్న సమస్యలకు పరిష్కారం -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**అర్ధవీడు, పెన్ పవర్, డిశంబర్ 31**

గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చునని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అర్ధవీడు మండలం బొగోలు గ్రామ పంచాయతీలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం అడుగులు వేస్తుందని, గ్రామాల్లో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వచ్చి, వారి సమస్యలను పరిష్కారం చేస్తుందన్నారు. పాస్ బుక్ లో పేరు మార్పులు, ఆన్ లైన్ సమస్యలు, రహదారి సమస్యలు, వంటి సమస్యలను రెవిన్యూ సదస్సులో పరిష్కారం చేసుకోవచ్చునన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ఎంపీడీఓ నర్సయ్య, స్థానిక సర్పంచ్, నాయకులు అధికార సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31**



ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ 2025 వ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సామరస్యాలతో వర్ధిల్లాలని ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. యువత ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి నూతన సంవత్సరం ప్రేరణని ఇస్తుందని ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు పేర్కొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిజెపి అధ్యక్షులు



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 31**

ఆంగ్ల నూతన సంవత్సరం లో గిద్దలూరు నియోజకవర్గంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యలతో ,భోగభాగ్యాలతో కలిసిమెలిసి ఉండాలని, నియోజకవర్గం లో పాడి పంట లతో సస్యశ్యామలం అయి విద్యా, ఉపాధి, వైజ్ఞానిక రంగాల్లో అభివృద్ధి సాధించి నియోజకవర్గం అన్నిరంగాల్లో ముందుకు సాగాలని కోరారు, ప్రతి ఒక్కరు ప్రేమ కరుణ దయ తో మెలుగుతూ దేశ భక్తి పెంపొందించుకోవలని కోరుకుంటూ ఈ సందర్భంగా అప్పిశెట్టి ఉదయ శంకర్ గిద్దలూరు నియోజకవర్గం అభిమాన ప్రజానీకానికి భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు మాజీమంత్రి శిద్ధా నూతన సంవత్సర శుభాకాంక్షలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 31**

రాష్ట్ర; ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 నూతన సంవత్సరం మీ అందరికి శుభం జరగాలని, మీరు; మీ కుటుంబాలతో, సన్నిహితులతో సంతోషంగా నూతన; సంవత్సర వేడుకలు జరుపుకోవాలని,రాబోయే నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తు అందరికి నూతన; సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం 9.30 గంటలకు ఒంగోలు లోని వారి నివాసంలో అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర; కేకు కటింగ్ వేడుకలలో శిద్దా రాఘవరావు పాల్గొంటారని వారి కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బొల్లా నరసింహారావు

**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 31**


నియోజకవర్గ ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ నేత లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరాన్ని ప్రజలందరూ సంతోషంగా ఆహ్వానించాలని, వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా బొల్లా తెలిపారు. 2025వ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను, సుపరిపాలనను కొనసాగిస్తుందని బొల్లా నరసింహారావు పేర్కొన్నారు.



# ఫలించిన ఎమ్మెల్యే కృషి ఆనందంలో రైతులు

### పూర్తయిన కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులు కాలువ ద్వారా రైతులకు నీరు విడుదల

### ఎమ్మెల్యే పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు


**లింగసముద్రం పెన్ పవర్, డిసెంబర్ 31**

మండలంలోని రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులు గత 25 రోజులుగా నుండి జరుగుతుండగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నిత్యం రేయింబవళ్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అధికారులకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తూ ఎట్టకేలకు మంగళవారం పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు పూర్తిచేసి రైతులకు కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు.గేటు మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు పెద్ద పెద్ద మోటర్ల ద్వారా పంటలు ఎండి పోకుండా నిత్యం నీటి సరఫరా కాలువల ద్వారా రైతులకు అందిస్తూ, గేటు మరమ్మత్తు పనులు పూర్తిస్థాయిలో చేయించి కాలువల ద్వారా నీటిని విడుదల చేసి తమ పంట పొలాలు ఎండిపోకుండా ఒక రైతు బిడ్డగా మమ్మల్ని ఆదుకున్న ఇంటూరి నాగేశ్వరరావుకి రాళ్లపాడు ఆయకట్టు రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు.ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులలో ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి, యువ నాయకులు నారా లోకేష్ కి కందుకూరు నియోజకవర్గ రైతులు తరపున ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆక్స్ ఫర్డ్ లో ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు












**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31:**

స్థానిక పామూరు రోడ్ నందు గలబి.ఆర్. ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్సఫర్డ్ విద్యా సంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ కొత్త సంవత్సరం లో మీ కలలన్నీ సాకారం కావాలని, మీ కోరికలు నెరవేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలయజేశారు. ప్రతి తరగతి గదిని విద్యార్థులు ఎంతో అందంగా అలంకరించి ఉత్సాహభరిత వాతావరణం మధ్య కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, పాఠశాల డైరెక్టర్ జి. బాలభాస్కర్, కాలేజీ డైరెక్టర్ బి. నరేంద్ర బాబు, డీన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఎస్సై సంపత్ కుమార్




**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 31**

పుల్లల చెరువు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సై సంపత్ కుమార్.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని, మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు.2025వ సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని, ఆకాంక్షలు, లక్ష్యాలు, విజయాలు సాధించాలన్నారు.యువకులు ఒక లక్షాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యారవ



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 31**

మండల ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు టిడిపి నాయకులు యారావ శ్రీనివాసులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డే గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని యారవ శ్రీనివాసులు పేర్కొన్నారు.


## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యాదాల వెంకట సాయి కిరణ్


**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 31**




మండల ప్రజలకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యాదాల వెంకట సాయి కిరణ్ . పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డే గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని యాదాల వెంకట సాయి కిరణ్ పేర్కొన్నారు.

# బీజేపీ ఏర్పేడు మండల పార్టీ నూతన అధ్యక్షులుగా తిరుమల శెట్టి నరేష్ ఎన్నిక







శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 31.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి,రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సూచనలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని ఏర్పేడు మండల పార్టీ సర్వసభ్య సమావేశమును మండల కమిటీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షులుగా తిరుమల శెట్టి నరేష్ ని మండల నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీల అధ్యక్షులు కలసి ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. తదుపరి మండల సమావేశానికి వచ్చిన మండల నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీల అధ్యక్షులతో కలిపి సుమారుగా 45 మంది కార్యకర్తల అభిప్రాయ సేకరణతో మండల పార్టీ అధ్యక్షులుగా తిరుమలశెట్టి నరేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దానికి ముందే పాత మండల పార్టీ కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ, కొత్త కమిటీనీ ఈ రోజు నుంచి పరిగణలోకి వస్తుందని సభ తీర్మానించడం జరిగిందని మండల ఆర్ వో కుప్ప ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కుప్ప ప్రసాద్, తిరుమలశెట్టి నరేష్, చేరుకునూరు వెంకటేశ్వర్లు, కొంగర మునస్వామి రెడ్డి, అముదల ముని రాజా, మునేశ్వరి, గునకల వెంటసుబ్బయ్య, మణి, కోలే షణ్ముగం, సుబ్రమణ్యం, చంద్రయ్య, బాల గురునాధం, విజయ కుమార్, మురళీ, శ్రీనివాసులు, భరత్ రెడ్డి, వంశీ, వినోద్, బాలాజీ యాదవ్, మునెయ్య, వెంకటగిరి హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పెడు ఎంపిడిఓ కార్యాలయం మరమత్తులు చెప్పట్టండి

డా కావేరి తిరుమలయ్య జెట్పీటిసి



శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 31

శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలతో మంగళవారం నాడు చిత్తూరు జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశములో ఏర్పేడు జెడ్పీటీసీ పాల్గొని పలు అంశాలపై పై సభ దృష్టికి తెచ్చారు. అందులో ఏర్పేడు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం భవన చాలా శిధిలవాస్త లో వుందని దాదాపు అన్ని గదులు చిన్నపాటి వర్షానికి కూడా లీకేజై సిబ్బంది కూర్చోడానికి వీలుకావడం లేదంటు సభ దృష్టి కి తెచ్చి జిల్లా పరిషత్ నిధులు కేటాయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు జెట్పి సీఈఓ రవికుమార్ నాయుడు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నిధులతో కార్యాలయం భవన మరమత్తులు చేసి సిబ్బంది అవసరాలకు అన్ని గదులు అన్ని సౌకర్యాలతో ఉండేటట్టు చేస్తామని సభకు జెడ్పీటీసీ హామీ ఇచ్చారు.

## హాస్పటల్ కు వెళ్లి పింఛన్ అందించిన సచివాలయ ఉద్యోగి హరికృష్ణ



కావలి పెన్ పవర్ డిసెంబర్ 31

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఇంటింటి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా కావలి రూరల్ మండలం పరిధిలోని సిరిపురం గ్రామ నివాసి అయిన షేక్ బీబ్జాన్ పక్షవాతం వ్యాధితో నెల్లూరు సర్వజన ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి మరియు కావలి మాజీ జడ్పీటీసీ సభ్యులు నాయుడు రామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు సిరిపురం గ్రామ సచివాలయం ఉద్యోగి అయిన విలేజ్ సర్వేయర్ కంచర్ల హరికృష్ణ మంగళవారం నెల్లూరు సర్వజన ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న షేక్ బీబ్జాన్ వద్దకు వెళ్లి పింఛన్ అందించడం జరిగినది.

## డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు దాతృత్వం

### యాచకులకు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 31

సంఘ సేవకులు, డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో ఉన్న యాచకులు, సాధువులు నిరాశ్రయులకు 55మందికి ఆయన మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... శీతాకాలం ఆరంభమైనందున ముక్కంటి ఆలయ పరిసరాల్లో యాచకులు, సాధువులు నిరాశ్రయులు చలికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి బాధలను కనులారా చూడటంతో తన మనసు చలించి పోయిందన్నారు. ఉడతా భక్తిగా యాచకులు, సాధువులకు నిరాశ్రయులకు తనవంతు సాయం చేయాలనే కోరికతో ఈ దుప్పట్లు అందచేస్తున్నట్లు కోటేశ్వరబాబు చెప్పారు. తాను చాలా కాలంగా పేదలకు సేవ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు పాల్గొన్నారు.




# శ్రీ కాళహస్తి పట్టణ భాజపా నూతన అధ్యక్షులుగా ఆర్. హరీష్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 31

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సూచనలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని శ్రీకాళహస్తి పట్టణ పార్టీ సర్వసభ్య సమావేశమును పట్టణ నాయకులు గరికపాటి రమేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులుగా రాఘవనాయుడు కుప్పం హరీష్ రెడ్డిని పట్టణ నేతలు, కార్యకర్తలు, బూత్ కమిటీల అధ్యక్షులు కలసి ఏకగ్రీవంగా హరీష్ రెడ్డినీ ఎన్నికున్నారు. పాత కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ, కొత్త కమిటీ అధ్యక్షులుగా కార్యకలాపాలు ఈ రోజు నుంచి పరిగణలోకి వస్తుందని సభ తీర్మానించడం జరిగిందని ఎన్నికల అధికారి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, గరికపాటి రమేష్ బాబు, మహిళా మోర్చు చాగనం శైలజ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, ప్రజ్ఞాశ్రీ, రామ్ ఉమా సింగ్, ఓబీసీ సభ్యులు ఎస్వీ రమణ, నూతన అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, చిలక రంగయ్య, జీవి అమర్నాథ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, సజ్జలు హరీష్, జ్ఞానగారి పోలయ్య,లింగాబత్తిన గోపాల్, గదిపాకుల యాతీష్, భరత నాయుడు, కటికం చెందు, శివా రెడ్డి, హరి, కనపర్తి రవి తేజ, నాని, సిద్ధూ, సుబ్బు, పవన్, కామి వెంకట్రాయులు, కోలా మురళీ, ఇత్తడి మహేష్, ఇత్తడి కిరణ్, ప్రదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు నూతన సంవత్సర కాలమాన పట్టిక ఆవిష్కరణ కార్యక్రమం




శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 31.

శ్రీకాళహస్తి మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి అంబటి బాలయ్య చేతుల మీదుగా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు మరియు ఆర్పిబిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి చేతుల మీదుగా శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ వూడి సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో , ఎస్టియు డైరీ, కాలమాన పట్టికల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ చిర్రి హరికృష్ణ, ఎస్ టి యు శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు రమణయ్య, శ్రీనివాసులు, శ్రీకాళహస్తి మండలం విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది, ఎస్ టి యు నాయకులు పాల్గొనడం జరిగింది.


## శివయ్య సేవలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి



శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 31

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి. ముందుగా వారికి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు మరియు దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ, మహాన్యాస రుద్రాభిషేక దర్శనం అనంతరం వేద పద్ధతులచే ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, తిరుపతి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ సిరాజ్ భాష, శ్రీవారి సురేష్ కామి వెంకటేశ్వర్లు,యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వాలు తీసుకున్న నాయకులు



కావలి పెన్ పవర్ డిసెంబర్ 31

మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ నాయకులు మద్దుల మాధవ్ రాకేష్, గాదంశెట్టి మారుతి బాబు, ముప్పరాజు నాగార్జున కిరణ్ మంగళవారం తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాలను తీసుకున్నారు. శాశ్వత సభ్యత్వం కింద చెల్లించాల్సిన లక్ష రూపాయలను చెల్లించి వారు సభ్యత్వాలను పొందారు. సభ్యత్వ కాపీలను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నాయకులకు అందజేశారు.

## నాయకనేరి అటవీప్రాంతం

# రోడ్డుపై చిరుతపులి పిల్ల మృతి?

### మృత కాళేబరాన్ని మాయం చేసిన బీట్ అధికారి ?

### అటవీ జంతువుల సంరక్షణ వదిలి అక్రమ ధనార్జనే ఆ అధికారి లక్ష్యం!



**పలమనేరు డిసెంబరు 31,(పెన్ పవర్)**

నియోజకవర్గ పరిధిలోని వి.కోట పేర్నంబట్ జాతీయ రహదారి నాయకనేరి అడవి ఆంజనేయ స్వామిగుడి సమీపాన మంగళవారం ఉదయం సుమారు 4గంటల 30నిమిషాల సమయంలో ఓచిరుత పులి పిల్ల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.మృతి చెందిన పిల్ల కోసం మూడు చిరుతలు దారిలోనే ఉదయం కాపుకాస్తూ ఉండడాన్ని అటుగా లోడుతో వి.కోటకు వస్తున్న డ్రైవర్ ఫోన్ చేసి స్థానికులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.కాగా మూడు చిరుతలు రోడ్డుపై ఉన్నప్పుడు అతను కెమెరా ఆన్ చేసి ఫోటోలు తీయడానికి భయపడినట్లు కూడా వివరించాడు.

**చిరుతపులి పిల్ల కళేబరం ఏమైంది...:** ఐతే రోడ్డుపై పడి ఉన్న మృత కాళేబరాన్ని సంబంధిత బీట్ అధికారి మాయం చేసినట్లు తెలుస్తోంది. కళేబరాన్ని ఉన్నతస్థాయి అధికారుల ముందు పెట్టకుండా మాయ మవడం ఏమిటని పలువురు చర్చించుకొంటున్నారు. అక్రమకలప సంపాదనలో బీజీగా ఉన్నా పులి చనిపోయినా,ఏనుగు చనిపోయినా నాకేంటి అంటున్న ఎఫ్.బీ.ఓ.కు మాత్రం ఆదాయం కావాలి,అంతే అని పలువురు విమర్శించారు.అయితే చిరుతపిల్ల కలేబరాన్ని ఇక్కడి ఎఫ్.బీ.ఓ. మురళీ మరియు డీ.అర్.ఓ.వేణుగోపాల్ రెడ్డి మాయం చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అటవీ జంతువుల సంరక్షణ వదిలి అక్రమ ధనార్జనే ఆ అధికారుల లక్ష్యంగా ఉంది.కావున ఉన్నత స్థాయి అధికారులకు కల్పించుకుని ఇక్కడి అవినీతి,నిర్లక్ష్యపు అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపిక

శ్రీకాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 31

ఏ పి ఎన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అలపర్తి విద్యాసాగర్ ను ఎన్నుకొన్నారు మంగళవారం విజయవాడలోని జింఖానా మైదానంలో రాష్ట్ర ఏపీ ఎన్ జి జి ఓ నూతన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీ కాళహస్తి నుంచే కాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు అంతేకాకుండా పలమనేరు తిరుపతి కి చెందిన పలువురు హాజరయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ ను ఉద్యోగ సంఘ నాయకులు భారీ పూలమాలతో సత్కరించి అభినందించారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు జిల్లా కార్యదర్శి రఘు ఉపాధ్యక్షులు మహేష్ నరేష్ లక్ష్మీపతి రెడ్డప్ప నాగరాజు భాస్కర్ శ్రీనివాసులు రవిశంకర్ పలమనేరు నుంచి ఆనంద్ బాబు, శ్రీకాళహస్తి ఎన్జీవో అధ్యక్షులు మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సి చెంచురత్నం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంస్కృతి స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు








**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31**

పట్టణంలోని గుర్రంవారిపాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్ లో మంగళవారం 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించి, పిల్లలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరంలో నూతన ఉత్సాహంతో నూతన విషయాలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరూ చదువులో ముందు ఉంటూ తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ చదువులో రాణించాలని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు తల్లిదండ్రులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### వైసిపి సీనియర్ నాయకులు



**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 31**

నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో మండల ప్రజలకు మండల వైసిపి సీనియర్ నాయకులు జానకి రఘు ,లింగంగుంట్ల రాములు,చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 2025లో ప్రతి ఇంటా సుఖ శాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.కొత్త ఏడాది ప్రతి ఇంట్లో ఆనందం నింపాలని, ఆరోగ్యం అందించాలని.. ఇంకా మండలంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు ఆకాంక్షించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ వైస్ ఏఎంసీ చైర్మన్ షేక్ .బుజ్జి

**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 31**



మండల ప్రజలకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ వైస్ ఏఎంసీ చైర్మన్ షేక్ .బుజ్జి తెలిపారు. పాత జ్ఞాపకాలను చెరిపేసి కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో ప్రతి ఒక్క కుటుంబం సంతోషాలతో, ఆనందాలతో దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలు శాస్త్రీయ పద్ధతిలో మన ఆచారాలకు అనుగుణంగా జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర రోజు సంస్కృతి ఒక సంవత్సరం, ముగింపు తర్వాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుకని, న్యూ ఇయర్ డే గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారని మాజీ వైస్ ఏఎంసీ చైర్మన్ షేక్ .బుజ్జి పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు రాష్ట్ర మంత్రి డా.స్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 31**




ప్రకాశం జిల్లా ప్రజలకు, కూటమి కార్యకర్తలు, నాయకులు, అధికారులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో ప్రజలు మరింత సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. 2025లో ఇంటింటా ఆనందాలు, ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని తెలిపారు. అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కూటమి పాలన ఉంటుందని,ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం చూడాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. జిల్లా ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తూర్పునాయుడుపాలెంలో న్యూ ఇయర్ వేడుకలు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉ. 7గం. నుండి సాయంత్రం 5 గం. లకు వరకు తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, అనంతరం అమరావతి బయలుదేరి వెళ్తారని మంత్రి కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## పశువులు, గొర్రెల షెడ్ల నిర్మాణాలను జనవరి 10వ తేదీలోగా పూర్తి చేసుకోవాలి

### కనుమ పండుగ రోజున గొర్రెలు పశువులతో గృహప్రవేశం చేయించాలి.

### ప్రభుత్వ పథకాన్ని పశు జంతు పోషకులు సద్వినియోగం చేసుకోవాలి -కొమరోలు ఎంపీడీవో మస్తాన్ వలి.







**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31**

గేదెలు, గొర్రెలు తదితర పశు జంతువులకు పక్కా షెడ్లు నిర్మించాలనే ప్రభుత్వ ఆశయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా పశు , జంతు పోషకులు షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. అందులో భాగంగా షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 2,30,000 మంజూరు చేస్తుండగా, అందులో గేదెల షెడ్డు కు లబ్ధిదారుల వాటా 10 శాతం కాగా ,గొర్రెల షెడ్డు కు 30 శాతం గా నిర్ణయించానన్నారు. కొమరోలు మండలానికి 25 షెడ్లు మంజూరయ్యాయని, వాటిల్లో 19 గేదెల షెడ్లు కాగా, మిగిలిన ఆరు గొర్రెల కొరకు నిర్మించే షెడ్లు అని ఆయన తెలిపారు. మండలంలోని దద్దవాడకు 2,ఎడమ కల్లుకు1, నల్లగుంట్లకు ఒక గేదెల షెడ్డు మంజూరైన సదరు నాలుగు షెడ్ల నిర్మాణం పూర్తి అయినట్లుగా ఆయన తెలిపారు. ఇక బావపురంకు2, గోపానిపల్లికి 3, షెడ్లు మంజూరు ,కాగా తాటిచెర్లకు 1,రాజుపాలెం కు 1,బ్రాహ్మణపల్లికి 2,సూరివారిపల్లికి1, బాధినేనిపల్లికి 1,రెడ్డిచెర్లకు2, పుల్లారెడ్డిపల్లికి 1,అల్లినగరంకు 1 చొప్పున గేదెల షెడ్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. వాటిలో పది షెడ్ల నిర్మాణాలు పూర్తికాగా మిగిలిన వాటి నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. ఇక గొర్రెల షెడ్లు తాటిచెర్లకు 1,రాజుపాలెం 1,సూరవారిపల్లెకు 2,బ్రాహ్మణపల్లికి 1 చొప్పున మంజూరయ్యాయని, వాటిల్లో రెండు నిర్మాణాలు పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. .మిగిలిన షెడ్ల నిర్మాణాలు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. షెడ్లు మంజూరైన లబ్ధిదారులు జనవరి 10వ తేదీలోగా షెడ్ల నిర్మాణాలు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని, సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమ పండుగ రోజున షెడ్లకు ప్రారంభోత్సవాలు చేసి ,పశువులు, జంతువులకు షెడ్ల ప్రవేశాలు కల్పించాలన్నది ప్రభుత్వ ఆశయమని ఆయన పేర్కొన్నారు. కావున లబ్ధిదారులు షెడ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసుకొని కనుమ పండుగ రోజున ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ఆయన లబ్ధిదారులను కోరారు. మంగళవారం ఎంపీడీవో మస్తాన్ వలి, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసులు ,కోటిరెడ్డి తదితరులు గోపానిపల్లె తదితర గ్రామాలలో పర్యటించి షెడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఆ సందర్భంగా లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## 2వ రోజు కొనసాగిన కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 31**

పోలీసు శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు మంగళవారం ఉదయం 5 గంటల నుండి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు పారదర్శకంగా పియంటి, పిఈటీ పరీక్షలు కొనసాగాయి. సిసికెమేరాల పర్యవేక్షణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా ఈ పరీక్షలు జరిగాయి. ప్రణాళిక బద్ధంగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు,ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక సాంకేతిక టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మంగళవారం 600 మంది అభ్యర్థులను హాజరు అవ్వలసి ఉండగా ఇందులో 249 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. 176 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. ఈవెంట్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏఓ రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి. సూర్యనారాయణ, మహిళ పియస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, పిటిసి సిఐ రాజేష్, ఆర్ఐ లు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, డీపీఓ సిబ్బంది,మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు పట్టణంలోని శివరాం కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కోటపాటి జనార్దన్ రావు



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 31**

రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో 2025 సంవత్సరం ఆనందం నింపాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో మీ జీవితం ఆనందంగా, ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.ఈ నూతన సంవత్సరంలో మీకు ఎంతో శక్తి ఆరోగ్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. 2025 కొత్త సంవత్సరం మీకు మరిన్ని విజయాలు మరియు మరిన్ని ఆనందాలు అందిస్తూ ఉండాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. నూతన సంవత్సరం మొత్తంగా మీరు ఎప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని జనార్దన్ రావు ఆకాంక్షించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### దామా మల్లేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31:**

కొత్త ఆకాంక్షలు... ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. గతం అందించిన అనుభవాలతో కొత్త యేడాదిలో ముందుకు సాగాలి. 2025 సంవత్సరంలో కందుకూరు ప్రజలు తీసుకున్న నిర్ణయం పురోగతికి మేలు మలుపు కావాలి. ప్రజా నిర్ణయం కచ్చితంగా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతిభద్రతలపై ప్రభావం చూపిస్తుంది. 2025 సంవత్సరం అందరిలో కొత్త ఉత్సాహాన్ని, సుఖ సంతోషాలను అందించాలని ఈ నూతన ఏడాది లో మీ జీవితాలు సుఖ సంతోషాలకు నెలవు కావాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలు విజయవంతం కావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## ఎడిటర్ వ్యూ

# పోరుబాట సూపర్ సక్సెస్

ఎన్నికలలో అనితరసాధ్యం విజయం సాధించిన కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో ప్రజలు ఆశించిన స్థాయిలో పని చెయ్యడం లేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఉదాహరణకు ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన రూ.15,485 కోట్లు విద్యుత్ ఛార్జీల మోతకు వ్యతిరేకంగా రాష్ట్రంలో విపక్షాళ్ళు, ముఖ్యంగా వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళనలు విజయవంతం అయ్యాయన్న మీడియా వార్తలు కూటమి నేతలలో గుబులు పుట్టిస్తోంది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలపై ప్రజల్లో పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తమైందని వై ఎస్ ఆర్ సి పి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు వైయస్ఆర్‌సీపీ పోరుబాటలో స్వచ్ఛందంగా పాల్గొని, ప్రభుత్వ నిర్ణయంపై తమ అసంతృప్తి బహిర్గతం చేశారని వారు చెబుతున్నారు. మీడియా వార్తలను పక్కన పెడితే ఈ పోరుబాటలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొనడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం నిర్ణయం ప్రజలలో ఎంతటి అసంతృప్తికి కారణమవుతోందో ఇట్టే అర్ధం అవుతోంది.

కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కూడా నిరసనలకు వైయస్సార్సీపీ పిలుపునిచ్చింది. కూతమి ప్రభుత్వం అదనపు విద్యుత్ ఛార్జీల రూపేణా ఇచ్చిన షాక్‌తో బెంబేలెత్తి పోతున్న ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ నిరసనల కార్యక్రమంలో పాల్గొన్నారన్న సంగతి ఈ సభలు విజయవంతం అయిన తీరును బలపరుస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల్లో కూడా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఎన్నికలు జరిగి, కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడు నెలల్లోనే కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల పట్ల రాష్ట్రంలో ఎలాంటి అభిప్రాయం ఉందో ఈ కార్యక్రమం ద్వారా వెల్లడి అయ్యింది అని విపక్ష వై ఎస్ ఆర్ సి పి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల్లోనే విద్యుత్ ఛార్జీల రూపంలో వేల కోట్ల భారం మోపడాన్ని పెద్ద ఎత్తున నియోజకవర్గాల స్థాయిలో వ్యతిరేకించాం మరియు . తక్షణం ఛార్జీలు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తున్నాం. ఈ దెబ్బతీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తుందన్న నమ్మకం మ్మాకు బాగా వుంది. ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలను తగ్గిస్తాను అని కుతమి నేతలు భరోసా ఇచ్చారు. అయితే అధికారంలోకి రాగానే ప్లేట్ ఫిరాయించి సూపర్‌సిక్స్‌తో సహా, ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన కూటమి, విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మర్చి, ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రజావ్యతిరేక నిర్ణయం ఉపసంహరించుకునేంత వరకు మేము విశ్రమించం అని వై ఎస్ ఆర్ సి పి నేతలు ప్రకటించారు.

మొన్న ధాన్యానికి మద్దతు ధర విషయంలోనూ, రైతు భరోసా అమలు చేసే విషయంలోనూ, ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సహాయం కింద అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ.. వైయస్ఆర్‌సీపీ జిల్లా కేంద్రాల్లో చేసిన ర్యాలీల కార్యక్రమం విజయం సాధిస్తే, ఇవాళ కరెంటు ఛార్జీల విషయంలో వైయస్సార్సీపీ పిలుపునకు పెద్ద ఎత్తున ప్రజలు స్పందించడంతో అవి కూడా విజయవంతం అయ్యాయని వై ఎస్ ఆర్ సిపి నేతలు ప్రకటిస్తున్నారు.

ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, వాగ్దానాలను పక్కనపెట్టి కేవలం కక్ష సాధింపు ధోరణితో ఈ ఆరునెలలుగా పరిపాలన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఇది పెద్ద దెబ్బ అని విపక్ష నేతలు ప్రకటిస్తున్నారు. ఆనాడు స్వర్గీయ వైయస్ఆర్ పేద విద్యార్థుల కోసం ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఈరోజు వరకు చెల్లింపులు జరగలేదు. దానితో వేలాది విద్యార్థుల భవిషత్తు అగమ్యగోచరంగా మారింది. కొన్ని కాలేజీలు ఫీజు రీఇంబర్స్మెంట్ చెల్లించకపోతే విద్యార్థులే ఆ ఫీలునౌ తక్షణం చెల్లించాలని, లేదంటే వారిని సెమిస్టర్ పరీక్షలకు కూర్చోనివమ్మని ఇప్పటికే నోటీసులు అందించాయి. దీనిపైన కూడా జనవరి 3వ తేదీన వైయస్ఆర్‌సీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టబోతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కుతమి వ్యతిరేక పార్టీలన్నీ కలిసి రావాలని వై ఎస్ ఆర్ సి పి పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమాలతో కూతమి ప్రభుత్వానికి చెమటలు పట్టడం ఖాయం అని వై ఎస్ ఆర్ నేతలు ధీమా వ్యక్తం చెస్తున్నారు.

(ప్రతాప్)

# రెండు ఎకరాల చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారు?

- 2 పేజి తరువాయి

ప్రయాణం ఎప్పటి నుంచి అమలు చేస్తారని అడిగారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇస్తామని చెప్పామని... ఇప్పటి నుంచి ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మోసాలను ఎండగడతా మని అన్నారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ఉన్న తేడా ఏమిటనే విషయాన్ని ఈ ఆరు నెలల్లోనే ప్రజలు గుర్తించారని అమర్ నాథ్ చెప్పారు. ఇచ్చిన మాటను తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని... కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు.
తన పాలనలో జగన్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అమర్ నాథ్ కొనియాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని చెప్పారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కితాబిచ్చారు. ఐదేళ్లలో ప్రజల ఖాతాల్లో రూ. 2.75 లక్షల కోట్లు వేశారని చెప్పారు. త్వరలోనే జగన్ జిల్లాల పర్యటనను చేపడతారని తెలిపారు. తాము చేపడుతున్న ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని చెప్పారు.
దేశంలోనే ధనిక సీఎంగా చంద్రబాబు పేరు సంపాదించారని అమర్ నాథ్ అన్నారు. రెండు ఎకరాల ఆసామి చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉంగరం, వాచ్ పెట్టుకోనంత మాత్రాన చంద్రబాబుకు ఆస్తులు లేవంటే ఎవరూ నమ్మరని అన్నారు. ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు ముందే స్టీల్ ప్లాంట్ పై తమ వైఖరి ఏమిటో కూటమి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన మణిపూర్ ముఖ్యమంత్రి

- 2 పేజి తరువాయి

బీరేన్ సింగ్ క్షమాపణలు చెప్పారు. ఈ ఏడాది ఎంతో కష్టంగా గడిచిపోయిందని... ఎంతో మంది తమ కుటుంబాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.
దాదాపు 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని బీరేన్ సింగ్ చెప్పారు. చాలా మంది ఇళ్లను వదిలిపెట్టి పోయారని తెలిపారు. రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలకు క్షమాపణలు చెపుతున్నానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేలకు పైగా కేసులు నమోదయ్యాయని... 625 మంది నిందితులు అరెస్టయ్యారని చెప్పారు. 5,600 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు.
నాలుగు నెలలుగా రాష్ట్రంలో శాంతి నెలకొందని బీరేన్ సింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తగినంత భద్రతా సిబ్బందిని పంపిందని చెప్పారు. కొత్త సంవత్సరంలో పూర్తి స్థాయిలో శాంతి స్థాపన జరుగుతుందని ఆశిస్తున్నానని తెలిపారు.
ఇప్పటి వరకు
రాష్ట్రంలో జరిగిన తప్పిదాలను క్షమించివేద్దామని, చేదు జ్ఞాపకాలను మర్చిపోదామని చెప్పారు. అన్ని జాతుల ప్రజలు కలసికట్టుగా జీవించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కొత్త సంవత్సరంలో కొత్త జీవితాలను ప్రారంభిద్దామని పిలుపునిచ్చారు.

# కోటప్పకొండను సందర్శించిన సీఎం చంద్రబాబు

- 2 పేజి తరువాయి

వెంట ఐఏఎస్ అధికారిణి, ఏపీ టూరిజం అభివృద్ధి శాఖ వైస్ చైర్మన్-ఎండీ ఆమ్రపాలి కూడా ఉన్నారు.
చంద్రబాబుతో పాటు కోటప్పకొండ ఆలయానికి వచ్చినవారిలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, టీడీపీ మ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, అరవిందబాబు తదితరులు ఉన్నారు.

# ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు

- 2 పేజి తరువాయి

కార్యదర్శి హోదా కల్పించారు. ఇకపై సురేశ్ కుమార్ పెట్టుబడులు, మౌలిక సదుపాయల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు. డిప్యుటేషన్ పై కేంద్రం ప్రభుత్వంలో పనిచేస్తున్న సాల్మన్ ఆరోక్యరాజ్ కూడా పదోన్నతి అనంతరం ముఖ్య కార్యదర్శి హోదా పొందుతారు. వీరిద్దరూ 2000 సంవత్సరం బ్యాచ్ కి చెందిన అధికారులు. ఇక, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్, కార్తికేయ మిశ్రాలకు కార్యదర్శి హోదా కల్పించారు. కార్తికేయ మిశ్రా ప్రస్తుతం ఏపీ ముఖ్యమంత్రి కార్యాలయంలో సహాయ కార్యదర్శిగా ఉన్నారు. ఇకపై ఆయన సీఎంవోలోనే కార్యదర్శిగా కొనసాగుతారు. కడప జిల్లా కలెక్టర్ గా ఉన్న శ్రీధర్ అదే పదవిలో కొనసాగనుండగా... గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా ఉన్న వీరపాండ్యన్ కూడా అదే పదవిలో కొనసాగనున్నారు. అటు, ఐపీఎస్ అధికారులు సిద్ధార్థ్ కౌశల్, విక్రాంత్ పాటిల్ కూడా ప్రమోషన్లు అందుకున్నారు. అయితే వీరిద్దరి పదవులపై స్పష్టత రావాల్సి ఉంది. విక్రాంత్ పాటిల్ ప్రస్తుతం కాకినాడ జిల్లా ఎస్పీగా వ్యవహరిస్తుండగా... సిద్ధార్థ్ కౌశల్ లా అండ్ ఆర్డర్ ఐజీగా కొనసాగుతున్నారు.

# టీటీడీలో జరిగిన అక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళతాం

- 2 పేజి తరువాయి

తప్పించే ప్రయత్నాలు చేశారని, అక్రమార్కులతో రాజీ చేసుకుని కేసులు పెట్టకుండా వదిలేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో టీటీడీలో భారీ ఎత్తున దోపిడీ జరిగిందని, భక్తులు సమర్పించిన విరాళాలను దుర్వినియోగం చేశారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.
"టీటీడీలో విజిలెన్స్ అధికారిగా పనిచేసిన శివశంకర్ అక్రమాలు చేశారు. అక్రమాలకు పాల్పడిన శివకుమార్ పై చర్యలు తీసుకోలేదు... శివశంకర్ పై ఎలాంటి కేసు పెట్టలేదు. శివశంకర్ డిప్యుటేషన్ రద్దు చేసి సొంత శాఖకు పంపించారు. పరకామణి చోరీ కేసు నిందితుడు రవికుమార్ ను తప్పించారు. రవికుమార్ ను తప్పించడంలో శివశంకర్ కీలకంగా వ్యవహరించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అక్రమాలను ముఖ్యమంత్రికి వివరిస్తాం" అని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# 2025కి ఘనంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియా

- 2 పేజి తరువాయి

ఐదున్నర గంటల ముందు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. మన పొరుగు దేశాలు భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు నూతన సంవత్సరంలోకి అడుగుపెడతాయి.

ఉదయం మనకు 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతుంది. రష్యాలో కొత్త సంవత్సర వేడుకలను రెండు సార్లు జరుపుకుంటారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 1న.... పాత జూలియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 14న న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ జరుపుకుంటారు. సౌదీ అరేబియా, చైనా, ఇజ్రాయెల్, వియత్నాం దేశాలు జనవరి 1న కొత్త సంవత్సరాన్ని జరుపుకోవు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటారు.

**వెల్కమ్ 2025.... కళ్లు మిరుమిట్లు**

**గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా**

పాతకు వీడ్కోలు పలుకుతూ, కొత్తకు స్వాగతం చెబుతూ... ప్రపంచవ్యాప్తంగా 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నారు. మొదటగా పసిఫిక్ ద్వీపదేశాలు నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. తాజాగా, ఆస్ట్రేలియా తూర్పు తీరంలోని సిడ్నీ నగరం కూడా 2025 సంవత్సరానికి వెల్కమ్ చెప్పింది.
కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా విన్యాసాలు, ఆకట్టుకునే లేజర్ లైటింగ్ తో ప్రఖ్యాత సిడ్నీ హార్బర్, ఓపెరా హౌస్ జిగేల్మన్నాయి. వేలాది మంది ప్రజలు సిడ్నీ హార్బర్ వద్దకు చేరుకుని నూతన సంవత్సర ఘడియలను ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తోటివారికి హ్యాపీ న్యూయర్ చెబుతూ 2025లోకి ప్రవేశించారు.
సిడ్నీ హార్బర్ వద్ద న్యూ ఇయర్ సంబరాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

# పేర్ని నానికి ఏపీ హైకోర్టులో ఊరట

- 2 పేజి తరువాయి

ఏ6గా పోలీసులు పేర్కొన్నారు. తనపై కేసు నమోదైన కాసేపటికే పేర్ని నాని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు అరెస్ట్ చేయకుండా తనకు రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో ఆయన లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను హైకోర్టు విచారించింది. పేర్ని నాని పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అప్పటి వరకు పేర్ని నానిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. దీంతో, పేర్ని నానికి స్వల్ప ఊరట లభించినట్టయింది.

## పింఛను లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి కాఫీ తయారు చేసిన చంద్రబాబు..

**పెన్ పవర్ డెస్క్:** ఒకటో తేదీకి ఒకరోజు ముందుగానే ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను అందిస్తోంది. ఈ ఉదయం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మంది లబ్ధిదారులకు పింఛన్ల కోసం రూ. 2,717 కోట్లను విడుదల చేసింది. ఈ ఉదయం నుంచి ఇప్పటి వరకు 90 శాతం మందికి పింఛన్లను పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా యలమందలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. శారమ్మ అనే వితంతువు ఇంటికి వెళ్లి పింఛన్ నగదును అందించారు. కరోనా సెకండ్ వేవ్ సమయంలో ఆమె భర్త చనిపోయాడు. వారి కుటుంబ పరిస్థితి గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ చదువుతున్న శారమ్మ కూతురుకి నీట్ కోచింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. సెల్ ఫోన్ షాపు పెట్టుకుంటానన్న ఆమె కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. లక్ష రుణం, మరో రూ. 2 లక్షలు సబ్సిడీగా ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. మరో లబ్ధిదారుడు ఏడుకొండలు ఇంటికి వెళ్లిన చంద్రబాబు... వారి ఇంట్లో స్వయంగా కాఫీ తయారు చేశారు. ఏడుకొండలు కుటుంబ సభ్యులకు కాఫీ అందించారు. ఆ తర్వాత పెన్షన్ అందించారు.

## కొత్త ఆశలతో స్వాగతం పలకండి...

క్యాలెండర్ మారిపోయింది... కొత్త క్యాలెండర్ వచ్చేసింది.. కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేశాం,,,. 2024కి వీడ్కోలు పలికి.. సరికొత్త ఆశలతో 2025ను ఆహ్వానించాము..గడిచిన క్షణాల నుంచి మంచిని తీసుకొని రాబోయే కాలం లో విజయాల వైపు నడిచేందుకు న్యూ ఇయర్ తీర్మానాల్లో భాగంగా వారి డైరీలో ప్రణాళికలు రాసుకుంటున్నారు.ఇప్పటి వరకు చేయాలనుకున్నవి చేయలేకపోవడానికి కారణాలను పరిశీలించుకొని ఇకపై వచ్చే రోజుల్లో అన్ని సక్రమంగా చేసుకునేలా తమ కు తాము సూచనలు చేసుకుంటున్నారు. కొందరు రోజూ ఉదయం వాకింగ్ చేయడం, ఇంకొందరు జిమ్‌కు వెళ్లడం, మరికొందరు పుస్తకాలు చదవడం, కొత్త భాషలు నేర్చుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కొత్త ఏడాది.. కొత్తగా స్టార్ట్ చేయాలి. అలవాట్లు, అభిరుచుల విషయంలోనూ కొన్ని రిజల్యూషన్స్ తీసుకోవాలి. అప్పుడే మన జీవితం కూడా కొత్తగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ కొన్ని విషయాల్లో నియమాలు పెట్టుకోవాలి. లేదంటే కొత్త అనుకుంటూనే పాత రోతలోనే మిగిలిపోతాం. అందుకే మీలోని చెడును వదిలిపెట్టేయాలనే నియమం పెట్టుకోండి. రాబోయే ఏడాది దాన్ని సాధించడం కోసం కష్టపడాలి. వాటిని ఏదో రెండు మూడు రోజులు కాకుండా.. మీ మాటే శాసనంగా నిరంతరం ఫాలో అయితే మీకు మంచిది. మీ న్యూ ఇయర్ రిజల్యూషన్స్ మీ వ్యక్తిగత వృద్ధి కోసమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా చూసుకోండి.మీ ప్రియమైనవారితో మీ సంబంధాలను పెంచుకోండి. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. మీకు విలువ ఇస్తున్నారు కదా అని వారిని లైట్ తీసుకోకండి. మీ కుటుంబం, స్నేహితులు లేదా సహోద్యోగులు కావచ్చు. వారితో మంచి రిలేషన్ ఏర్పరచుకోవడానికి సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టడానికి ప్రయత్నించండి. ఇది మీ బంధాన్ని బలోపేతం చేస్తుంది. మీ మానసిక శ్రేయస్సుకు సానుకూలంగా దోహదం చేస్తుంది.కొత్త విషయాలను అన్వేషించడానికి, ప్రయత్నించడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ట్రై చేయండి. ఇది జీవితానికి గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం కోసం తలుపులను తెరిచి ఉంచండి. కొత్త అభిరుచిని కనుగొనండి. కొత్త విషయాలు తెలుసుకోండి. దానికోసం రీసెర్చ్ చేయండి. ఇది మీకు సబ్జెక్ట్ పెరిగేలా చేస్తుంది. అప్పుడు మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది.ఈ ఆధునిక జీవితంలో పర్యావరణంపై ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ప్రయత్నం చిన్నదైనా పర్యావరణంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అలాగే మీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను మంచి కోసం ఉపయోగించండి. ఆన్‌లైన్‌లో ఉన్నవన్నీ నిజం కాదని గుర్తుంచుకోండి. అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలి. మంచి కంటెంట్‌ను మాత్రమే షేర్ చేయండి. వీలైతే సోషల్ మీడియా తక్కువగా వాడండి.జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యమే మీ ప్రాధాన్యతగా ఉండాలి. వచ్చే ఏడాది సమతుల్యమైన, మరింత అనుకూలమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రయత్నించండి. వ్యాయామం కోసం ఓ అరగంట కేటాయించండి. మీ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. ఇది మీ శరీరంలో శ్వాస నియంత్రణ, జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది. అలాగే ఆర్థికంగా నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇందుకోసం ఖర్చులను తగ్గించుకోండి. కష్టపడి పని చేయాలి, లక్ష్యాల కోసం నిజాయితీగా ప్రయత్నించాలి. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా పొదుపు, ఖర్చు గురించి తెలియజేయండి. కొన్ని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సంపద పెరుగుతుందనుకునే విషయాల్లో పెట్టుబడులు పెట్టండి.మరో ముఖ్యమైన విషయం కొత్త ఏడాది అంటే పార్టీలు మాత్రమే కాదు. మత్తులో ఊగిపోవడం అంతకన్నా కాదు. రాబోయే ఏడాది జీవితం ఎంత అందంగా ఉండాలని మీరు కోరుకున్నా? మీ చుట్టూ ఉన్న పరిస్థితులు అందుకు దోహదపడాలి. చుట్టూ చీకట్లు అలముకుని ఉంటే మీరొక్కరే వెలుగులో బతకడం అసాధ్యం. కనుక సమాజాన్ని పట్టిపీడుస్తున్న అంధకారాన్ని పారద్రోలడం కూడా మన లక్ష్యాల్లో ఓ భాగంగా ఉండాలి. ఈ ఏడాదిలోనైనా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తామంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతుండటం విశేషం.

### టెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్‌ను ప్రకటించిన సీఏ...

# కెప్టెన్‌గా జస్ప్రీత్ బుమ్రా!

**2024 ఏడాదికి గాను 11 మంది ఆటగాళ్లతో మెన్స్ టీమ్ ఆఫ్ ది ఇయర్**

**భారత్ నుంచి జస్ప్రీత్ బుమ్రా, యశస్వి జైస్వాల్ కు జట్టులో చోటు**

**ఇంగ్లండ్ నుంచి ముగ్గురు, కివీస్ నుంచి ఇద్దరు, ఆసీస్ నుంచి ఇద్దరు ప్లేయర్ల ఎంపిక**

**శ్రీలంక, దక్షిణాఫ్రికా నుంచి చెరో ఆటగాడిని ఎంపిక చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా**



క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) 2024 ఏడాదికి గాను 11 మంది ఆటగాళ్లతో మెన్స్ టీమ్ ఆఫ్ ది ఇయర్‌ను ప్రకటించింది. అయితే, ఈ జట్టుకు కెప్టెన్‌గా అనూహ్యంగా టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేసింది. ప్రస్తుతం తమ దేశ టెస్టు జట్టు కెప్టెన్‌గా ఉన్న పాట్ కమిన్స్ ను కాదని బుమ్రాను సారథిగా ఎంపిక చేయడం గమనార్హం. అలాగే భారత్ నుంచి యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు కూడా జట్టులో చోటు కల్పించింది.

22 ఏళ్ల ఈ యువ ప్లేయర్ ఈ ఏడాది మొత్తం 15 టెస్టు మ్యాచ్ లు ఆడి 54.74 సగటుతో ఏకగా 1,478 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 214 నాటౌట్. ఇక బుమ్రా కూడా ఈ ఏడాది టెస్టుల్లో అద్భుతంగా రాణించాడు. 13 మ్యాచ్ లు ఆడిన ఈ స్పీడ్‌స్టర్ 71 వికెట్లు పడగొట్టాడు. 5 సార్లు ఫైఫర్ నమోదు చేశాడు. దీంతో భారత్ నుంచి ఈ ఇద్దరికి మాత్రమే సీఏ తన జట్టులో చోటు కల్పించింది.

అలాగే ఇంగ్లండ్ నుంచి బెన్ డకెట్, జో రూట్, హ్యారీ బ్రూక్ లకు ఈ జట్టులో చోటు దక్కింది. న్యూజిలాండ్ నుంచి రచిన్ రవీంద్ర, మ్యాట్ హెన్రీ ఎంపికయ్యారు. ఇక శ్రీలంక నుంచి కమిందు మెండీస్... ఆస్ట్రేలియా నుంచి అలెక్స్ కెరీ, జోష్ హేజిల్‌వుడ్ జట్టులో చోటు దక్కించుకున్నారు. దక్షిణాఫ్రికా నుంచి స్పిన్నర్ కేశవ్ మహారాజ్‌కు చోటు దక్కడం విశేషం. జట్టు: జస్ప్రీత్ బుమ్రా (కెప్టెన్), యశస్వి జైస్వాల్, బెన్ డకెట్, జో రూట్, హ్యారీ బ్రూక్, అలెక్స్ కెరీ (వికెట్ కీపర్), కమిందు మెండిస్, రచిన్ రవీంద్ర, మ్యాట్ హెన్రీ, జోష్ హేజిల్‌వుడ్, కేశవ్ మహారాజ్

# అభిషేక్ శర్మ పెను విధ్వంసం... 96 బంతుల్లోనే 170 రన్స్!

- **విజయ్ హజారే ట్రోఫీలో సౌరాష్ట్రపై చెలరేగిన అభిషేక్ శర్మ**
- **60 బంతుల్లోనే సెంచరీ... మొత్తంగా 96 బాల్స్‌లో 170 పరుగులు**
- **ఈ మెరుపు ఇన్నింగ్స్ లో ఏకంగా 8 సిక్సర్లు, 22 ఫోర్లు**
- **ఐపీఎల్ లో ఎస్ఆర్‌హెచ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న యంగ్ ప్లేయర్**



విజయ్ హజారే ట్రోఫీలో టీమిండియా యువ ఆటగాడు అభిషేక్ శర్మ పెను విధ్వంసం సృష్టించాడు. పంజాబ్ కెప్టెన్‌గా ఉన్న అతను సౌరాష్ట్రతో మ్యాచ్ లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 60 బంతుల్లోనే శతకం బాదాడు. మొత్తంగా ఈ మ్యాచ్ లో అభిషేక్ 96 బంతులు ఎదుర్కొని 170 పరుగులు చేశాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్ లో 8 సిక్సర్లు, 22 ఫోర్లు ఉన్నాయి. అలాగే పంజాబ్ జట్టులో మరో ఆటగాడు ప్రభ్‌సిమ్రన్ సింగ్ కూడా 95 బంతుల్లోనే 125 రన్స్ చేశాడు. ఇలా ఈ ఇద్దరూ సౌరాష్ట్ర బౌలర్లపై విరుచుకుపడడంతో పంజాబ్ టీమ్ 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 424 పరుగుల భారీ స్కోరు చేసింది.

కాగా, అభిషేక్ శర్మ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)కు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. గత సీజన్‌లో ఓపెనర్‌గా పలు భారీ ఇన్నింగ్స్‌లతో అభిమానులను అలరించాడు. ఆ తర్వాత టీమిండియా టీ20 జట్టులో కూడా చోటు దక్కించుకున్నాడు. ఇక ఈ యంగ్ టాలెంట్‌కు భారత మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ మెంటార్ గా ఉన్న విషయం తెలిసిందే. ఆయన మార్గదర్శకత్వంలోనే అభిషేక్ గత కొంతకాలంగా బాగా రాణిస్తున్నాడు.

# చివరి టెస్టు కోసం సిడ్నీ చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు



- **టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ**
- **జనవరి 3 నుంచి సిడ్నీలో ఐదో టెస్టు**
- **ఇప్పటికే సిరీస్ లో 2-1తో ఆధిక్యంలో ఉన్న ఆసీస్**
- **చివరి టెస్టు నెగ్గి సిరీస్ సమం చేయాలని భావిస్తున్న టీమిండియా**

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు కోసం టీమిండియా ఆటగాళ్లు సిడ్నీ చేరుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తోంది. అయితే, జట్టు వెంట కోహ్లీ కనిపించకపోవడం చర్చనీయాంశం అయింది.

సిరీస్ లో చివరిదైన ఈ టెస్టు సిడ్నీలో జనవరి 3 నుంచి 7వ తేదీ వరకు జరగనుంది. మెల్బోర్న్ టెస్టులో ఘోరంగా ఓడిపోయిన టీమిండియా... చివరి టెస్టులో నెగ్గి సిరీస్ సమం చేయాలని భావిస్తోంది. ఈ ఐదు టెస్టుల సిరీస్ లో టీమిండియా తొలి టెస్టు నెగ్గగా, రెండో టెస్టులో ఆసీస్ నెగ్గింది. మూడో టెస్టు డ్రాగా ముగియగా... నాలుగో టెస్టును ఆసీస్ కైవసం చేసుకుని సిరీస్ లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి టెస్టులో టీమిండియా గెలిస్తే సిరీస్ సమం అవుతుంది. ఆసీస్ గెలిస్తే సిరీస్ వారి వశం అవుతుంది. కనీసం డ్రా చేసుకున్నా ఆసీస్ సిరీస్ విజేతగా నిలుస్తుంది.

# యానిమల్ బ్యూటీ చేసేవన్నీ ఆ పాత్రలే..!



అవికా గోర్ యొక్క ఆకట్టుకునే క్లిక్‌లు

తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమాతో తృప్తి డిమ్రి ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ సినిమాలో రణబీర్ కపూర్‌తో చేసిన రొమాంటిక్ సీన్స్‌తో పాటు, నటనతోనూ మెప్పించింది. యానిమల్ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సొంతం చేసుకున్న నేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న కంటే తృప్తి డిమ్రికి ఎక్కువ ఫేం దక్కింది. బాలీవుడ్‌లో ఈ అమ్మడు ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. 2023లో యానిమల్ సినిమా వచ్చింది. ఆ ఏడాది చివర్లో వచ్చిన యానిమల్ తర్వాత వరుసగా సినిమా ఆఫర్లు త్రిప్తి తలుపు తట్టాయి అంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వచ్చాయి.

యానిమల్ వంటి బిగ్గెస్ట్ మూవీ తర్వాత చిన్నా చితకా సినిమాలు చేయకూడదు అనే ఉద్దేశ్యంతో వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ని ఓకే అని చెప్పకుండా ఆచితూచి ఎంపిక చేసుకుంటూ నటించింది. ఈ ఏడాది తృప్తి నుంచి మూడు సినిమాలు వచ్చాయి. బ్యాడ్ న్యూస్ కి మంచి స్పందన వచ్చింది. భూల్ భులయ్యా 3 బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ ఏడాదిలో మూడు సినిమాలతోనూ మంచి పేరును సొంతం చేసుకోవడంతో పాటు డీసెంట్ హిట్‌లను సొంతం చేసుకున్న తృప్తి వచ్చే ఏడాది మరిన్ని సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇక్కడ తృప్తి ని అభిమానించే వారు కొందరు ఆమె విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

2024లో ఆమె నటించిన మూడు సినిమాల్లోనూ అందాల ఆరబోతకి పరిమితం అయ్యింది. కొన్ని సీన్స్‌లో యాక్టింగ్‌తో మెప్పించినా మొత్తంగా ఆమెను గురించి మాట్లాడితే స్కిన్ షో గురించి మాట్లాడుతూ ఉన్నారు. అందుకే ముందు ముందు ఆమె చేస్తున్న సినిమాలు, చేయబోతున్న సినిమాల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. స్కిన్ షో వరకే చేస్తే తక్కువ కాలంకే ఆమె ఫేడ్ ఔట్ అయ్యే ప్రమాదం ఉంది. కనుక నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకోవడం మాత్రమే కాకుండా సినిమా కథలో ప్రాముఖ్యత ఉన్న పాత్ర అయితేనే ఎంపిక చేసుకోవాలని అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.సందీప్ రెడ్డి ప్రస్తుతం స్పిరిట్ సినిమా వర్క్‌లో బిజీగా ఉన్నాడు. వచ్చే ఏడాది ఆరంభంలో స్పిరిట్ సినిమాను మొదలు పెట్టబోతున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. 2025లోనే యానిమల్ సినిమాకు సీక్వెల్‌గా యానిమల్ పార్క్‌ను సందీప్ రెడ్డి వంగ మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. యానిమల్ లో మంచి నటనతో మంచి పాత్రతో మెప్పించిన తృప్తికి యానిమల్ పార్క్‌లో ఛాన్స్ దక్కేనా అనేది చూడాలి. ఒక వేళ యానిమల్ పార్క్‌లోనూ ఆమె ఉంటే కచ్చితంగా సినిమాకు ప్లస్ కావడంతో పాటు ఆమె కెరీర్‌కి మంచి జరుగుతుంది అనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.



సమంత అద్భుతమైన లుక్స్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com